RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 23 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 177 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు

- ప్రపంచ బ్యాంకు నివేదికతో దేశానికి గర్వకారణం
- బీజేపీ పాలనలోనే ఈ ఘనత సాధించామన్న మోదీ
- పేదల సంక్షేమానికి పథకాలే కీలకం
- బ్యాంకు ఖాతాలు, గ్యాస్, విద్యుత్‌తో ప్రయోజనాలు
- సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపించాం
- రాబోయే తరాలు స్వర్ణయుగాన్ని చూస్తాయి



ప్రేమకు అడ్డుగా ద్వేష భావజాలం!

- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ ధ్వజం
- భారతీయ సంప్రదాయాలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు అవగాహన లేదు



గోదావరి పుష్కరాల లోగో

రూపకల్పనకు రూ.లక్ష బహుమతి

- 8 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా..
- 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు పుష్కరాలు..
- 67 ప్రాంతాల్లో ఏర్పాట్లు
- లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనకు పోటీలు
- తొలి బహుమతి రూ.లక్ష.. రెండో బహుమతి రూ.50 వేలు
- టాప్ 100 మందికి ప్రశంసా పత్రాలు
- పుష్కరాలకు 8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం
- భక్తుల కోసం 67 ప్రాంతాల గుర్తింపు
- మూడు కేటగిరీలుగా పుష్కర ఘాట్ల విభజన
- మౌలిక వసతుల పనులకు ప్రత్యేక కార్యాచరణ
- ఘాట్ల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్ల కేటాయింపు

ఏపీ ప్రాజెక్టులకు బీఆర్ఎస్ ముద్ర!

- ఏపీ ప్రాజెక్టులన్నీ బీఆర్ఎస్ హయాంలోనే ప్రారంభం!
- కాంగ్రెస్ వచ్చాక కొత్త ప్రాజెక్టులేవీ లేవు..
- 299 టీఎంసీల కేటాయింపుపై కేసీఆర్ సంతకమే కారణం
- కరువు నివారణకు రూ.30 వేల కోట్ల సాయం కోరాం
- ఎస్ఐఆర్‌పై బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- 'ఇందిరమ్మ సూక్తులు' పుస్తకావిష్కరణ



హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. ఇటీవల చర్చనీయాంశంగా మారిన పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు సైతం 2022లోనే ప్రారంభమైందని, అప్పుడే జలజీవన్ మిషన్ కింద కేంద్రం రూ.1,580 కోట్ల రుణం మంజూరు చేసిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి 299 టీఎంసీల కేటాయింపుపై అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంతకమే కారణమని రేవంత్ విమర్శించారు. ఆ కేటాయింపుల ఆధారంగానే ఏపీలో ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆ ప్రాజెక్టులు ప్రారంభమైనట్లుగా - మిగతా 3లో

భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక చర్చలేవీ జరగలేదు

- ఎస్సీవో వేదికపై కేంద్రం స్పష్టత.. సాధారణ సంభాషణలే జరిగాయని వెల్లడి
- ద్వైపాక్షిక చర్చలపై కేంద్రం స్పష్టత.. పాక్ మంత్రితో సాధారణ సంభాషణలే
- ఇంద్రప్రస్థ కమ్యూనిక్ విడుదల.. వారసత్వ పరిరక్షణకు ఏఐ వినియోగం
- యునెస్కో గుర్తింపునకు ఉమ్మడి నామినేషన్లు.. నాలుగు కీలక అంశాలపై చర్చలు
- ప్రపంచ శాంతికి సంస్కృతి వారధి.. వసుధైవ కుటుంబకానికి ఎస్సీవో మద్దతు..





అగ్నివీరులకు పెళ్లికి

గ్రీన్‌సిగ్నల్

- రెండేళ్ల సర్వీసు పొడిగింపు ఎంచుకునేవారికి అవకాశం..
- నాలుగు వారాల శిక్షణ తర్వాతే అనుమతి
- 75 శాతం మందికి మరో రెండేళ్ల అవకాశం
- నిబంధనల సడలింపుతో ఊరట

కాంగ్రెస్ హామీలు అమలు చేస్తే రాజకీయాల నుంచి

తప్పుకుంటా!

- 500 రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా
- 420 హామీలిచ్చి ఒక్కటీ సరిగా అమలు చేయలేదు
- మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు.. లక్షాధికారులనైనా చేయాలి
- వరంగల్ అభివృద్ధిపై ప్రభుత్వానికి ప్రశ్నలు
- సంక్షేమం సున్నా.. అభివృద్ధి గుండుసున్నా
- సొంత పార్టీ నేతలే అవినీతి ఆరోపణలు చేస్తున్నారు



హనుమకొండ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి చూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ - మిగతా 3లో

వచ్చే ఎన్నికల్లో కోటి ఓట్లు..

90 సీట్లు గెలుస్తాం

- పైరవీలతో పదవులు రావు.. పార్టీ కోసం కష్టపడిన వారికే గుర్తింపు
- గ్రామాలు, గూడేలు, తండాల్లో ప్రజలతో మమేకం కావాలి
- రెండోసారి అధికారంలోకి రావడమే లక్ష్యం
- పైరవీలతో పదవులు రావు
- 90 రోజుల్లో 48 లక్షల సభ్యత్వాలు
- పార్టీ కోసం పనిచేసిన వారికే అవకాశాలు
- నాయకుల పనితీరుపై ప్రత్యేక నిఘా
- నిరాశలో ఉన్న నేతలకు గుర్తింపు
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలో నిజాయతీగా పనిచేసిన వారిని వెతుక్కుంటూ పదవులు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో అగ్రనేతల చుట్టూ, గాంధీభవన్ వద్ద తిరిగితే పదవులు రావని స్పష్టం చేశారు. నాయకులు గ్రామాలు, గూడేలు, తండాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి తగిన అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కోటి ఓట్లతో కాంగ్రెస్ 90 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడిగా తాను బాధ్యతలు చేపట్టిన సమయంలో కాంగ్రెస్ - మిగతా 3లో



చైనా సరిహద్దు గ్రామాల్లో

పెరిగిన జనాభా

- 40 గ్రామాలకు తిరిగొచ్చిన ప్రజలు.. వలసలకు అడ్డుకట్ట: అమిత్ షా
- అభివృద్ధి సరిహద్దుల నుంచే ప్రారంభం కావాలి
- అరుణాచల్‌కు కేంద్ర నిధులు భారీగా పెంపు

నవంబర్ చివరి వారంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

- నవంబర్ 27 తర్వాత బంగాళాఖాతంలో ఆవర్తనం ఏర్పడే అవకాశం
- అల్పపీడనంగా బలపడే సూచనలు
- ఏపీకి ప్రస్తుతానికి తుపాను ముప్పు లేదన్న నిపుణులు
- శ్రీలంక లేదా తమిళనాడు వైపు వెళ్లే అవకాశాలే ఎక్కువ
- తూర్పు గాలులతో తెలుగు రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు



మహాన్ న్యూస్

పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం.. నీలం మధు ముదిరాజ్..

చిన్నారుల ఆరోగ్య భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట..

నేడు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో..

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి : రాష్ట్ర ప్రజలకు నీలం సూచన.....

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్

నవంబర్: 22 చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు రెండు చుక్కల ఓరల్ పోలియో వ్యాక్సిన్ (బీఓపీవీ) అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా చిన్నారులకు వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ ప్రయత్నాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం రాష్ట్రంలోని తల్లిదండ్రులు బాధ్యతగా భావించాలని కోరారు. పిల్లల ఆరోగ్యంపై పెట్టే శ్రద్ధే రేపటి సమాజానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అర్హులైన పిల్లలకు వ్యాక్సిన్ అందించాలని సూచించారు. ప్రజాప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నీలం మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు గోపాల్, దస్తగిరి, నాయకులు అనిల్, శ్రీనివాస్, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు..



అగ్రిగోల్డ్ బాధితులకు ఈనెల 25 నుండి బండ్ల ధ్రువీకరణ...



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేదీ: 22-11-2026. నిర్మల్ జిల్లా లోని అగ్రిగోల్డ్ బాధితులు వారి యొక్క బాండ్లు, నగదు రసీదుల ధ్రువీకరణ ప్రక్రియ ఈనెల 25 నుంచి ప్రారంభం అవుతుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.నిర్మల్ జిల్లా బాధితుల కోసం మంచిర్యాల జిల్లా నస్పూర్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బాధితులు మండలాల వారీగా కేటాయించిన తేదీలలో ఒరిజినల్ బాండ్లు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ తదితర పత్రాలతో హాజరై తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై అవగాహన సదస్సు...



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి) తేదీ:22-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని రాం నాయక్ తండా లో శనివారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వందన బాయి కుటుంబ బీమా పథకం ప్రాధాన్యత ను గ్రామస్థులకు వివరించారు.అర్హులైన ప్రతి కుటుంబం బీమా పథకాన్ని నమోదు సూచించారు.కార్యక్రమంలో మాజీ జడ్ .పి.టి. సి శంకర్ చవాన్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు నా రెండవ అల్లుడు భారత పృథ్వీరాజ్ స్వామి గారు శబరిమలై వెళ్ళుచున్న సందర్భంగా వారికి వీడ్కోలు పలికిన కర్నాటి కుటుంబ సభ్యులు



ఈరోజు నా రెండవ అల్లుడు భారత పృథ్వీరాజ్ స్వామి గారు శబరిమలై వెళ్ళుచున్న సందర్భంగా వారికి వీడ్కోలు పలికిన కర్నాటి కుటుంబ సభ్యులము పృథ్వీరాజ్ స్వామి వారితో పాటు వారి గురుస్వాములు మరియు ఇతర స్వాములు ఈరోజు సాయంత్రం, 7-00 గంటలకు నాంపల్లి రైల్వే స్టేషన్ నుండి శబరిమలై యాత్రకు బయలుదేరు వారిని స్టేషన్ వద్ద వీడ్కోలు పలికి రావడం జరిగింది కాబట్టి వారందరూ ఒక్కటే భోగి ఏసి స్లీపర్ బుకింగ్ చేసుకుని వెళ్లడం జరిగింది వారు క్షేమంగా వెళ్లి రావాలని ఆ శబరిమలై అయ్యప్ప స్వామి వారిని కోరుకుంటూ భారత పృథ్వీరాజ్ గారి మామగా మరియు నా కూతురు భారత వందన గారి తండ్రిగా ఈరోజు స్వామివారికి పాదాభివందనాలు తెలుపుతూ పాదాలకు నమస్కరించి వీడ్కోలు పలికిన వారిలో , కర్నాటి మనోహర్ కర్నాటి వంశ పెద్దదిక్కు మరియు నాతోపాటు నా జీవిత భాగస్వామి, కర్నాటి మీనాక్షి, నా ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్, పృథ్వీరాజ్ స్వామి గారి మాతృమూర్తి భారత భాగ్యలక్ష్మి గారు, పృథ్వీరాజ్ గారి ధర్మపత్ని భారత వందన, పృథ్వీరాజ్ గారి పెద్ద కూతురు శ్రీనిధి, రెండవ కూతురు వైష్ణవి, ఏకైక కుమారుడు ఈశ్వర్, అందరం పాల్గొని స్వామి గారికి పాదాభివందనాలు చేసి వీడ్కోలు పలకడం జరిగింది వారితోపాటు గురుస్వాములు గతస్వాములు కన్య స్వాములు అందరూ పాల్గొని ఇప్పుడే నాంపల్లి రైల్వే స్టేషన్ నుండి బయలుదేరినారని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు వారు క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని ఆ శబరిమలై స్వామి వారిని కోరుతూ శబరిమలై స్వామివారికి పాదాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బేసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు కర్నాటి మనోహర్ మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్రమంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం

లక్ష్మీకాంత్ జూ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



లక్ష్మీకాంత్ జూ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 22 నవంబర్ 1913 రోజున మరణము 16 1988 రోజున బీహార్ లోని దర్భంగా జిల్లాలో జన్మించినాడు, 1 జూలై 1967 నుండి, 3 మీ 970 వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 8వ గవర్నర్గా పని చేసినాడు జమ్మూ కాశ్మీర్ గవర్నర్ పదవీకాలం, 3 జూలై 1973 నుండి 22 ఫిబ్రవరి 1981 వరకు రాజ్యసభ పార్లమెంటు సభ్యుడు పదవీకాలం, 7 జూలై 1986 నుండి 16 జనవరి 1988 వరకు భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ పదవీకాలం, 1 జూలై 1967 నుండి, 3 మే 1970 వరకు భారత ప్రధానమంత్రి కార్యదర్శి పదవీకాలం 1964 నుండి 1966 వరకు వ్యక్తిగత వివరాలు పుట్టింది 22 నవంబర్ 1913 రోజున దర్భంగా జిల్లా బీహార్ రాష్ట్రం భారతదేశం మరణము 16 జనవరి 1988 రోజున వయసు 74 సంవత్సరంలో పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్య బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ట్రినిటీ కళాశాల కేంద్రం వృత్తి ప్రభుత్వ ఉద్యోగి, విద్యా మరియు వృత్తి లక్ష్మీకాంత్ జూ. బీహార్ లోని దర్భంగాలో ఒక మైథిలి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు ఆయన 1936 బ్యాచ్ ఇండియన్ సివిల్ సర్వీసెస్ సభ్యుడు ఆయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం బీహెచ్యూ కేం బ్రిడ్జిలోని ట్రినిటీ కాలేజ్ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో విద్య అభ్యసించినాడు కిన్స్ అక్కడ బోధిస్తున్నప్పుడు ఆయనకేం బ్రిడ్జిలో అర్థశాస్త్రం అభ్యసించినాడు ప్రముఖ ఉపాధ్యాయుడైన హిరాల్డ్ లాస్ కి వద్ద జూ చదువుకున్నాడు బ్రిటిష్ పాలనలో చు సరఫరా విభాగంలో డిప్యూటీ సెక్రటరీగా ఎదిగినాడు మరియు 1946 నూతన సంవత్సరం గౌరవాలలో ఆయన సేవలకు గాను ఎంబి ఈగ నియమించబడ్డాడు స్వాతంత్రం తరువాత ఆయన ఆర్బిఐ గవర్నర్గా నియమితులవడానికి ముందు పరిశ్రమలు వాణిజ్యం మరియు ఆర్థిక మంత్రిత్వ శాఖలలో కార్యదర్శిగా మరియు భారత ప్రభుత్వ ప్రధాన మంత్రులు లాల్ బహదూర్ శాస్త్రి 1946 నుండి 966 వరకు మరియు ఇందిరా గాంధీ 19667 వరకు కార్యదర్శిగా పనిచేసినాడు ఈరోజు లక్ష్మీకాంత్ జూ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలో మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థుల ఎం ఎస్ ఎఫ్ నూతన జిల్లా కమిటీ



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ఎతేదీ :22-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. అదిలాబాద్ పట్టణ కేంద్రంలో మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థుల ఎం ఎస్ఎఫ్ నూతన జిల్లా కమిటీ ఈనెల 22న ఎన్నుకోవడం జరుగుతుంది గ్రామం బంగారు గూడ లో ఎస్సీ ఉప కులాలైన బేడ బుడగ జంగం కాలనీలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బాలేరావ్ నందకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ఎమ్ఎస్పి జిల్లా కోఆర్డినేటర్ కాంబ్లే బాలాజీ హాజరై మాట్లాడుతూఈ నెల 22న ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలో ఎస్సీ బేడ బుడగ జంగం విద్యార్థులు హాజరు కావాలని పిలుపునిచ్చారు గ్రామం బంగారు గుడా బేడ బుడగ జంగం గ్రామ అధ్యక్షులు మిర్యాల నగేష్ బేడ బుడగ జంగం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కళ్యాణ్, బేడ బుడగ జంగం గ్రామ పెద్దలు పస్తశీ శ్రావణ్, కడమించి ఎల్లయ్య, తురపాటి బాలాజీ, పురాణం దేవన్న, శీను, టెక్కం మోహన్, బిక్షపతి, బేడ బుడగ జంగం మహిళ లు, పల్లవి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు జై భీమ్ జై మాదిగ జై బేడ బుడగ జంగం, జై మందకృష్ణ మాదిగద

కొత్తాపూర్ చౌరస్తాలో పోలియో చుక్కల కార్యక్రమం

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి కొత్తాపూర్ చౌరస్తా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఎనజ) వద్ద పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే, చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో మహమారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మీూా చింత ప్రభాకర్ సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ణవీనూా) లలితా దేవి బొక్కె అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ దశరథ రెడ్డి, 32వ వార్డు కౌన్సిలర్ నవీన్, లాడే బాలు, హరీష్, మాణిక్ రెడ్డి, మాధవరెడ్డి, అశోక్, దామోదర్, మధు తదితరులు పాల్గొన్నారు.

వివిధ శుభకార్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారు..





నవంబర్ 22. ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. పటాన్చెరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వివాహ వేడుకలు, జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు హాజరై నిర్వాహకులు, కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఆల్విన్ కాలనీ ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రజల బజరంగ్ బలి అసోసియేషన్, కళింగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హరే రామ హరే కృష్ణ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీరంగూడ బాలాజీ కన్వెన్షన్‌లో సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీ దేవాలయ అధ్యక్షులు శ్రీనివాసరావు గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బండ్లగూడ గ్రామానికి చెందిన ఇంద్రబాన్ సింగ్ గారి కుమార్తె వివాహ వేడుక రమా సంజీవరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పోచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇషాన్ సింగ్ తమ్ముడు సాయికిరణ్ సింగ్ గారి కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు, నాయకులు, కుటుంబ సభ్యులతో మాద్రి పృథ్వీరాజ్ గారు ఆత్మీయంగా ముచ్చటించారు. ప్రజలతో మమేకమవుతూ.. ప్రతి కుటుంబ శుభకార్యంలో భాగస్వాములవుతూ.. ఆత్మీయ అనుబంధాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న మాద్రి పృథ్వీరాజ్ గారు.

మహాన్ న్యూస్

లక్కోజు సంజీవరాయ శర్మ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

గణిత బ్రహ్మగా పేరొందిన లక్కోజు సంజీవరాయ శర్మ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 22 నవంబర్ 1907 రోజున మరణము, 2 డిసెంబర్ 1997 రోజున ప్రపంచంలో ఆరువేల గణిత వధనాలు చేసిన ఏకైక వ్యక్తి జననము 22 నవంబర్ 1907 కల్లూరు కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో మరణము, 2 డిసెంబర్ 1997 రోజున హైదరాబాదులో మరణించినారు జీవిత సహచరి ఆది లక్ష్మమ్మ సంతానము ఒక మగ ఇద్దరు ఆడ సంతానము తల్లిదండ్రులు పెద్ద పుల్లయ్య తండ్రి నాగమాంప తల్లి జననము 22 నవంబర్ 1807 వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలంలోని కల్లూరులో సంజీవరాయ శర్మ జన్మించినాడు ఈయన తల్లిదండ్రులు నాగమాంబ పెద్ద పుల్లయ్యలు జన్మతాడు కావడంతో పురుడు పోసిన మహిళ గొంతు నూరుమి దిబ్బలో పాతేయమంది కొందరు బంధువులు నోట్లో వడ్ల గింజ వేశారు అయినా ఆయన్ని మరణం ఏమి చేయలేక పోయింది అప్పట్లో బ్రెయిలీ లిపి కానీ అందుల్ని చేరదీసే వ్యవస్థ కాని లేదు శర్మ అక్క పాఠశాలలో చదివినవి ఇంటి దగ్గర గొంతెత్తి దగ్గరగా మరణం చేస్తే అవి విని గుర్తుపెట్టుకుని గణితంలో అపార విజ్ఞానం సాధించినాడు చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో తల్లి పెంచి పెద్ద చేసింది కల్లూరులో రైతులకు ధాన్యం ధర భూమి కొలతలు చెప్పేవాడు వారు ఆయనకి కొంత సొమ్ము చెల్లించేవారు గణితంలో పేరు ప్రఖ్యాతులు పొందుతున్న కాలంలోనే అతను వయోలిన్ పట్ల ఆకర్షితుడై నేర్చుకున్నాడు గణితావధానం సంజీవరాయ శర్మ తొలిసారి 1928లో గణితావధానం నిర్వహించినాడు అప్పటినుండి 995 వరకు ఆయన ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర బీహార్ ఢిల్లీ రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి ఆరువేల ప్రదర్శనలు ఇచ్చినాడు మహా నగరాలైన ఢిల్లీ బొంబాయి చెన్నై బెంగళూరు హైదరాబాద్ లోనూ పలు ప్రదర్శనలు ఇచ్చాడు ఆంధ్ర మహాసభలు 1928 నవంబర్ 16 17 తేదీలలో నంద్యాలలో జరిగినప్పుడు చిన్న బాలుడి వయసులో ఉన్న సంజీవ రాయే శర్మ గణితావధానం ప్రధాన ఆకర్షణ గా నిలిచింది రంగుటూరి ప్రకాశం పంతులు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు శర్మను మెచ్చుకున్నారు ప్రత్యేకతలు సాధారణంగా గణిత విధానంలో పుట్టిన తేదీ ఇస్తే అది ఏ వారం అయిందో చెప్పడం ఒక అంశం కానీ ఈ విషయంలో సంజీవరాయ శర్మకు ఒక ప్రత్యేకత ఉంది ఆ పుట్టిన తేదీ ఏ వారం అయినచో చెప్పడమే కాకుండా ఆనాటి పూర్తి పంచాంగం చెప్పేవాడు అంటే పుట్టిన తేదీ సమయము ప్రదేశము చెప్పగానే దానికి సంబంధించిన తిథి వారము నక్షత్రము కరణము యోగము వ్యర్థము రాసి కూడా చెప్పి కొంతవరకు జాతకం కూడా చెప్పేవాడు ఈ ప్రత్యేకతను మానవ గణన యంత్రముగా పేరుగుంది శకుంతలా దేవి తో సహా మరవరు చూపలేకపోయారు ఆ విధంగా ఇది అనితర సాధ్యమైన ప్రత్యేకత సత్కారాలు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 1996లో గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది 1959లో ఢిల్లీలో అప్పటి రాష్ట్రపతి శ్రీ బాబు రాజేంద్రప్రసాద్ ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ ఇలాంటి పెద్దల ముందు తన ప్రతిభను ప్రదర్శించి ప్రతిభను అందుకున్నాడు కుటుంబం అతనికి తొమ్మిదవ ఏటనే వివాహమైంది భార్య పేరు ఆది లక్ష్మమ్మ పెళ్లినాటికి ఆమె వయసు 9 ఏళ్లు వీరికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు సంతానం భార్య ఆది లక్ష్మమ్మ 1994లో ఐదవ తేదీన శ్రీకాళహస్తిలో చనిపోయింది ఆ తరువాత ఆయన మఖం హైదరాబాదులో ఉన్న కుమారుని వద్దకు మారింది అతడు, 2 డిసెంబర్ 1997 రోజున మరణించినాడు

లక్కోజు సంజీవరాయశర్మ



నెల్లూరులో ఏస్ ఆకడమీలో గణితావధానం చేస్తున్న సంజీవరాయశర్మ, వేదికమీద డాక్టర్ కాళిదాసు పురుషోత్తం, శ్రీనివాస్ (నెల్లూరు సర్వోదయ కాలేజీ అధ్యాపకులు)

ఈరోజు లక్కోజు సంజీవరాయ శర్మ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ఎస్కే సిక్క గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

మెడల్ గ్రహీత, మేఘనాద్ సాహా పతక గ్రహీత సతీందర్ కుమార్ సిక్కా జయంతి



పూర్తి పేరు సతిందర్ కుమార్ సిక్క గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 22 నవంబర్ 1941 రోజున మరణము ఇరవై ఒకటి జూన్ 20 23 రోజున ఒక ప్రముఖ భారతీయ అనుభౌతిక శాస్త్రవేత్త స్పటిక శాస్త్రవేత్త ఆయన భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయంలో శాస్త్రీయ కార్యదర్శిగా పనిచేసినాడు భారతదేశం చేపట్టిన అను పరీక్షలలో ముఖ్యంగా హైడ్రోజన్ బాంబు రూపకల్పనలు ఆయన కీలకపాత్ర పోషించినాడు ఎస్ కే సిక్క జననము 22 నవంబర్ రోజున జంగ్ మగి యాన పంజాబ్ ప్రావిన్సిస్ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 21 జూన్ 20 23 రోజున వయసు 81 సంవత్సరం వృత్తిక శాస్త్రవేత్త స్పటిక శాస్త్రవేత్త పురస్కారాలు పద్మశ్రీ హెచ్.కే హీరోడియా అవార్డు హోమి జహంగీర్ బాబా మెడల్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు జీవిత చరిత్ర సిక్క 22 నవంబర్ 1941 రోజున అప్పటి బ్రిటిష్ ఇండియాలోని జంగ్ మాఘియా నా ప్రస్తుతం పాకిస్థాన్లో ఉంది అక్కడ జన్మించినాడు 1960లో పంజా విశ్వవిద్యాలయం నుండి బీఎస్సీ పట్టా పొందిన తరువాత ఆయన బాబా అనుపరిశోనా కేంద్రం బి ఏ ఆర్ సి లో చేరారు ప్రముఖ శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం పర్యవేక్షణలో పరిశోధనలు చేసి 1970లో ముంబై విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పొందినాడు న్యూట్రాన్ ఎక్స్రే కృష్ణాలోగ్రఫీ హై ప్రెషర్ ఫిజిక్స్ అంశాలపై ఆయన విశేష పరిశోధన చేసినాడు అను కార్యక్రమాల్లో పాత్ర భారతదేశం నిర్వహించిన రెండు ప్రధాన అను పరీక్షలలో సిక్కా భాగస్వామిగా ఉన్నారు స్మైలింగ్ బుద్ధ 1974 భారతదేశం మొదటిసారిగా నిర్వహించిన అను పరీక్ష బృందంలో ఆయన సభ్యులుగా ఉన్నారు ఫోక్రాన్ ఆపరేషన్ శక్తి 1998 ఈ పరీక్షలో ధర్మో న్యూక్లియర్ పరికరం హైడ్రోజన్ బాంబు అభివృద్ధి బృందానికి ఆయన నాయకత్వం వహించినాడు ఆయన రాజగోపాల చిదంబరం రాజా రామన్న ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖులతో కలిసి పని చేసినాడు పదవులు గుర్తింపులు బి ఏ ఆర్ సి లో డిస్టింగ్ సైంటిస్ట్ అటామిక్ అండ్ కంటెన్సేండ్ మీటర్ ఫిజిక్స్ గ్రూప్ డైరెక్టర్ గా పని చేసినాడు 2002 నుండి 2008 వరకు భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారుగా శాస్త్రీయ కార్యదర్శిగా వ్యవహరించినాడు 2010 నుండి 2013 వరకు బి ఏ ఆర్ సి లో హోమి బాబా చైర్ ప్రొఫెసర్ గా ఉన్నారు పురస్కారాలు ఆయన చేసిన శాస్త్రీయ సేవలకు గాను అనేక పురస్కారాలు లభించినాయి పద్మశ్రీ సైన్స్ ఇంజనీరింగ్ రంగంలో ఆయన చేసిన కృషికి గాను 1999లో భారత ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించేది హెచ్ కె ఫిరోడియా అవార్డు 1998 హోమి బాబా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు 2007 అను శక్తి శాఖ డి ఏ ఈ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు 2011 మరణము సిక్క 21 జూన్ 20 23 రోజున ఆయన 81 ఏళ్ల వయసులో అమెరికాలోని బోస్టన్ లో మరణించినాడు ఈరోజు ఎస్ కే సిక్క గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకులు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ఝుల్కారి భాయ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఝుల్కారి భాయ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఝుల్కారి భాయ్ గారి జననము 22 నవంబర్ 1830 రోజున జన్మించినారు మరణము, 4 ఏప్రిల్ 1858 రోజున మరణించినారు 1857 భారత తిరుగుబాటులో కీలకపాత్ర పోషించిన ఒక ప్రసిద్ధ మహిళ సైనికురాలు జానపద కథనం ప్రకారం ఆమె ఝాన్సీ రాణి లక్ష్మీబాయి యొక్క మహిళ సైన్యంలో పనిచేసింది ఆమె చివరికి ఝాన్సీరాణికి ప్రముఖ సలహాదారు స్థానానికి ఎదిగింది ఝాన్సీ ముట్టడి ఉధృతంగా ఉన్న సమయంలో ఆమె రాణి వేషంలో ఆమె తరపున ముందుండి పోరాడి రానీ కోట నుండి సురక్షితంగా తప్పించుకోవడానికి సహాయపడింది అయితే ఆమె గురించి చాలా సమకాలిన రికార్డులలో ప్రస్తావించబడలేదు ఆమె గురించి మొదటి లిఖితపూర్వక ప్రస్తావన 1907 లో విష్ణు రావు ఘాట్సే రచించిన మరాఠీ భాష రచన మాజీ ప్రవాసులో లభించింది అందులో ఆమెన్ లక్ష్మీబాయి యొక్క దాసిగా మాత్రమే పేర్కొన్నారు పుట్టింది 22 నవంబర్ 1830 రోజున ఝాన్సీ రాష్ట్రం బుందేల్ఖండ్ మరణము, 4 ఏప్రిల్ 1858 రోజున వయస్సు 27 సంవత్సరంలో ఝాన్సీ ఝాన్సీ రాష్ట్రం మరణానికి కారణం ఝాన్సీ యుద్ధం వృత్తి యోధులు సైనిక సిబ్బంది ప్రసిద్ధి చెందింది లక్ష్మీరాణి భాయ్ కి అత్యంత ప్రముఖ సలహాదారుగా ఉద్యమం 1857 నాటి భారత తిరుగుబాటు జీవిత భాగస్వామి పూరణ్ సింగ్ రాణి లక్ష్మీబాయి యొక్క ఫిరంగి దళానికి చెందిన ఒక ఫిరంగి సైనికుడు తల్లితండ్రులు సదోవర్ సింగ్ తండ్రి జమున దేవి తల్లి వ్యక్తిగత జీవితం ఝుల్కారి భాయ్ 22 నవంబర్ 1830 రోజున ఝాన్సీ సమీపంలోని భోజుల గ్రామంలో రైతు అయినా సదవ సింగ్ మరియు అతని భార్య జమునా దేవి దంపతులకు జన్మించినది ఆమె యవ్వనంలో పులి దాడి చేసినప్పుడు ధైర్యంగా నిలబడి గొడ్డలితో దానిని చంపిందని చెప్పబడింది ఆమె ఒకసారి పశువులను తోలడానికి ఉపయోగించే కర్రతో అడవిలో చిరుతను చంపిందని చెబుతారు జల్కరి భాయ్ లక్ష్మీబాయిని పోలిన అసాధారణ పోలికను కలిగి ఉంది మరియు ఈ కారణంగా ఆమెను ఝాన్సీ సైన్యం యొక్క మహిళ రెగ్యుమెంట్ లోకి తీసుకున్నారు సైనిక సేవ ఆమె తరువాత ఉన్నత పదవులకు ఎదిగి తన సొంత సైన్యానికి నాయకత్వం వహించడం ప్రారంభించింది 1857 తిరుగుబాటు సమయంలో జనరల్ హూ రోజ్ ఒక పెద్ద సైన్యంతో ఝాన్సీ పై దాడి చేశాడు రాని తన 14,000 మంది సైనికులతో ఆ సైన్యాన్ని ఎదుర్కొంది కలిపి లో శిబిరం వేసిన కేశవ నానాసాహెబ్ సైన్యం నుండి సహాయం కోసం ఆమె ఎదురుచూసింది కానీ జనరల్ రోజ్ చేతిలో తాంతియా తోపే అప్పటికే ఓడిపోవడంతో ఆ సహాయం రాలేదు ఇంతలో కోట ద్వారాలలో ఒకదానికి బాధ్యత వహించిన దాడి చేసిన వారితో ఒక ఒప్పందం కుదుర్చుకొని బ్రిటిష్ జలాల కోసం ఝాన్సీ ద్వారాలను తెరిచినాడు బ్రిటిష్ వారు కోటలోకి దూసుకొచ్చినప్పుడు లక్ష్మీబాయి తన ఆస్థానీకుడి సలహా మేరకు తన కుమారులు మరియు ప్రచార హక్కులతో కలిసి బండేరి ద్వారా కూడా కల్పి కి పారిపోయింది లక్ష్మీబాయి పారిపోయిన విషయం విన్న ఝుల్కారి భాయ్ మారువేషంలో జనరల్ రోజ్ శిబిరానికి బయలుదేరి తానే రాణి అని ప్రకటించుకుంది దీనివల్ల రోజంతా గందరగోళం కొనసాగి రాణి సైన్యానికి మళ్ళీ అనుకూలతలపించింది అంతేకాకుండా ఆమె రానికి సన్నిహిత విశ్వాసి మరియు సలహాదారురాలు లక్ష్మీబాయితో పాటు యుద్ధ విశ్లేషణలో కీలక పాత్ర పోషించింది వారసత్వం జల్కారి భాయ్ వర్ధంతిని వివిధ హోలీ కోరి సంస్థలు షాహిద్ దివాస్ అమరవీరుల దినోత్సవం గా జరుపుకుంటారు బుందేల్ఖండ్ ను ప్రత్యేక రాష్ట్రముగా స్థాపించే ఉద్యమం కూడా బుందేలి గుర్తింపును సృష్టించడానికి ఝుల్కారి భాయ్ గాధను ఉపయోగించుకుంది భారత ప్రభుత్వ తపాలా మరియు



టెలిగ్రామ్ విభాగం ఝుల్కారి భాయ్ ని చిత్రీకరిస్తూ ఒక తపాల పిల్లను జారీ చేసింది ఆరుకలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఝుల్కారి భాయ్ జ్ఞాపకార్థం ఝాన్సీ కోట లోపల ఉన్న ఐదు అంతస్తుల భవనం అయిన పంచమహల్ వద్ద ఒక మ్యూజియంలో ఏర్పాటు చేస్తుంది 1951లో బిఎల్ వర్మ రాసిన ఝాన్సీ కి రాణి నవలలో ఆమె ప్రస్తావించబడింది అతను ఝుల్కారి భాయ్ గురించి తన నవల లో ఉపకథ సృష్టించినాడు అతను ఝున్కరీ బాయ్ ని కోరిన్ అని మరియు లక్ష్మీబాయి సైన్యంలో ఒక అసాధారణ సైనికుడు అని సంబోధించాడు అదే సంవత్సరంలో ప్రచురించబడిన రామచంద్ర హీరాన్ బుందేలి నవల మాతి ఆమెను ధైర్యవంతురాలు మరియు వీర అమరవీరుడాగా చిత్రీకరించింది జూలకరి భాయ్ యొక్క మొదటి జీవిత చరిత్రను 1964లో భవాని శంకర్ విషారాధన వర్మ నవల సహాయంతో మరియు ఝాన్సీ పరిసరాల్లో నివసిస్తున్న కోరి వర్గాలు మౌలిక కథనాల నుండి అతని పరిశోధనలు సహాయంతో రాశారు కథను వివరించే రచయితల ఝుల్కారి భాయ్ లక...

రామేశ్వర్ బెనర్జీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

రామేశ్వర్ బెనర్జీ



పుట్టింది 8 ఫిబ్రవరి 1925

రామేశ్వర్ బెనర్జీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పి చూసే జననము 21 నవంబర్ 1925 మరణము, 8 ఫిబ్రవరి 1942 మరణము 1942లో జరిగిన విప్లవం అతను 1942లో క్విట్ ఇండియా ఉద్యోగంలో పాల్గొన్నారు, 8 ఫిబ్రవరి 1925 భాగ్రా విక్రం పూర్ డాకా బెంగాల్ ప్రెసి డటటన్ని భారతదేశం మరణము 21 నవంబర్ 1925 రోజున వయసు 20 సంవత్సరములు మరణ స్థలము కలకత్తా బెంగాల్ ప్రెసిడెంట్ భారతదేశం ప్రసిద్ధి చెందింది భారత స్వాతంత్ర ఉద్యమంలో పాత్ర 1945 నవంబర్లో ఇండియన్ నేషనల్ ఆర్మీకి చెందిన పలువురు అధికారుల విచారణ ప్రారంభమైంది భారతదేశమంతటా విస్తృతమైన ప్రదర్శనలు జరిగినయి కలకత్తాలో విద్యార్థులు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించినారు నవంబర్ 21 బ్రిటిష్ వారు నాకు వ్యతిరేకంగా మరియు ఇండియన్ నేషనల్ ఆర్మీ అధికారుల విడుదల కోసం విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో అతను పోలీసుల కాల్పుల్లో మరణించినాడు అబ్దుల్ సలాం కూడా మరణించినాడు మరియు 60 మందికి పైగా గాయపడ్డారు అతని మరణం తర్వాత నవంబర్ 22 రోజున కలకత్తా వీధుల్లో రెండు మైళ్ళ పొడవైన ఊరేగింపు నిర్వహించబడింది కనీసం 25 వేల మంది విద్యార్థులు కవాతు చేశారు మరియు అర్ధాల్ కారణంగా నగరం మొత్తం మూసి వేయబడింది కవాతు చేస్తున్న విద్యార్థులు ఢిల్లీ చలో ఢిల్లీకి కవాతు లాల్ ఖిల్లా తోడుదో ఎర్రకోట ను కూల్చివేయండి ఆపై రామేశ్వర్ బెనర్జీ జిందాబాద్ వలస వ్యతిరేక నినాదాలు ఇచ్చారు మొదట్లో వారిని దహౌల్సి స్క్వేర్ ఆ సమయంలో బెంగాల్ ప్రభుత్వ అధికార కేంద్రం గుండా కవాతు చేయడానికి అనుమతించినప్పటికీ చివరికి వారు అక్కడి నుండి విజయవంతంగా కవాతు చేశారు వలస ప్రభుత్వ పోలీసులు నిరాయుధులు అయిన యువకులపై చాలాసార్లు కాల్పు జరిపినారు 13 మంది విద్యార్థులు మరణించారు మరియు కనీసం 125 మంది గాయపడ్డారు మరణించిన వారిలో విద్యావేత్త జ్యోతిర్మయి గంగుపాధ్యాయ కూడా ఉన్నారు నవంబర్ 21 నుండి 23 వరకు పోలీసుల కురువత్వం వల్ల కనీసం 50 మంది నిరసనకారులు చంపబడ్డారు మరియు 300 మందికి పైగా గాయపడ్డారు బెంగాలీ కవి నిరేంద్రనాథ్ చక్రవర్తి రామేశ్వరుని కీర్తిస్తూ ఒక కవిత రాశాడు రామేశ్వర్ బెనర్జీ ఢాకాలోని బహుళ జన్మించినాడు అతని తండ్రి పేరు శైలేంద్ర మోహన్ బందోపాధ్యాయ ఈరోజు రామేశ్వర్ బెనర్జీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌర అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారు చే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

నిండు జీవితానికి రెండు చుక్కలు.. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మాద్రి పృథ్వీరాజ్ గారు.

నవంబర్ 22. **ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767.** ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారు. చిన్నారుల ఆరోగ్య ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సిఎంసి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.



ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో వ్యాధి నుంచి చిన్నారులను కాపాడేందుకు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం ప్రజారోగ్య పరిరక్షణలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని పేర్కొన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి



ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రజల భాగస్వామ్యం, అవగాహన కూడా ఎంతో కీలకమని అన్నారు. ప్రతి బాధ్యతగా వ్యవహరించాలని, చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రజలు ఆరోగ్య కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, వీణ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

రుక్మ బాయ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు

శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

రుక్మాబాయి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 22 నవంబర్ 1864 రోజున మరణము 25 సెప్టెంబర్ 1955 రోజున వైద్యురాలు స్త్రీ వాది జననము 22 నవంబర్ 1864 రోజున మరణము 25 సెప్టెంబర్ 1955 రోజున వయస్సు 90 సంవత్సరములు వృత్తి వైద్యురాలు స్త్రీవాది పొలినాల జీవితం ఈమె 22 నవంబర్ 1864 రోజున జనార్ధన్ పాండురంగ జయంతి భాయి దంపతులకు జన్మించింది ఆమె తండ్రి తన రెండు సంవత్సరాల వయసులో తల్లి తన 17 ఏళ్ల వయసులో కన్నుమూశారు తన భర్త మరణించిన ఆరు సంవత్సరాల తరువాత జయంతి భాయి బొంబాయిలో ఒక వైద్యుడు సామాజిక కార్యకర్త అయిన వితంతువు డాక్టర్ సకారాం అర్జున్ వివాహం చేసుకుంది తన 11 నెల ప్రారంభంలో తన సవతి తండ్రి బంధువు అయినటువంటి 19 ఏళ్ల దాదాజీ బీకాజీని వివాహం చేసుకుంది కెరీర్ ఆమె చదువు డాక్టర్ ఎడిట్ పేచే వంటి వారి నుండి ఆర్థిక సహాయం లభించింది ఆమె తదుపరి విద్య కోసం శివాజీ రావు హోల్కర్ యువ క్లిన్ వాల్టర్ మోక్లీరెన్ వంటి వాళ్ళ 500 రూపాయలను తన చదువు కోసం విరాళంగా ఇచ్చారు ఇలా కొంతమంది సామాజిక కార్యకర్తలు సహాయంతో ఆమె 1889 రోజున ఇంగ్లాండ్లో మెడిసిన్ అధ్యయనం కోసం బయలుదేరారు 1894లో రాయల్ ఫ్రీ హాస్పిటల్లో చదువుకున్న ఆమె లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ ఉమెన్స్ నుండి డాక్టర్ ఆఫ్ మెడిసిన్ పట్టాను అందుకుంది వైద్యులు కదంబిని గంగోలి ఆనంది గోపాల్ జోషి , 1886 లో వైద్య డిగ్రీలు పొందిన మొట్టమొదటి భారతీయ మహిళలు తన చదువు పూర్తి అయిన అనంతరం 1895లో ఈమె భారతదేశానికి తిరిగి వచ్చి సూరత్ లోని మహిళా ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పని చేసినారు 1999లో పదవీ విరమణ చేసే వరకు రాజ్కోట్ లోని జనాన ఉమెన్స్ స్టేట్ హాస్పిటల్లో పనిచేశారు ఈమె తన పదవి విరమణ తర్వాత బొంబాయిలో స్థిరపడింది గుర్తింపులు సూరత్ లోని ఒక ఆసుపత్రికి ఈమె పేరు పెట్టారు 22 నవంబర్ 2017 రోజున తన 153 పుట్టినరోజు ను పురస్కరించుకొని గూగుల్ తన సెర్చ్ ఇంజిన్ లో గూగుల్ తో మొదటి పేజీలో పెట్టింది మరిన్ని విశేషాలు ఈమె 1929లో తన పదవి విరమణ చేసిన అనంతరం వర్ధ దాని రద్దు చేయవలసిన అవసరం అని పేరుతో ఒక కరపత్రాన్ని ప్రచురించింది ఈ కరపత్రం యువ వితంతువులు సమాజంలో ఎలా నడుచుకోవాలనే దానిపై వివరించారు 2008లో రుక్మాబాయి ఆమె భర్త మధ్య జరిగిన న్యాయ కేసు యొక్క ప్రత్యేకతలను రచయిత సుదీర్ చంద్ర రాసిన ఎంక్లేవ్ డాటర్స్ కాలోనియం లా అండ్ ఉమెన్స్ రైట్స్ అనే పేరుతో పుస్తకం ప్రచురించబడింది ఆమె జీవిత కథను 2016లో డాక్టర్ రక్మాబాయి అనే పేరుతో అనంత్ మహాదేవన్ దర్శకత్వంలో కన్నిస్పర చటర్జీ ప్రధాన పాత్రలో సినిమాగా చిత్రీకరించినారు ఈ సినిమాను డాక్టర్ స్వప్న పాట్కర్ నిర్మించినారు ఆమెకు రుక్మాబాయి రూట్ అని పేరు పెట్టినప్పటికీ ఆమె తన తండ్రి సవతి తండ్రి లేదా దాదాజీ ఇంటిపేరును ఉపయోగించినట్లు ఎటువంటి ఆధారాలు లేవు ఆమె తన వైద్య వృత్తిలో రుక్మాబాయిగా సంతకం చేసింది ఆమె తన పేరును జనరల్ మెడికల్ కౌన్సిల్లో రిజిస్టార్ లో కూడా రుక్మాబాయి గానే నమోదు చేయబడింది సంస్కరణవాది రుక్మాబాయి వివాహమైన తర్వాత సవతి తండ్రి చదవడానికి ప్రోత్సాహం సహకారం ఎంతగానో అందించినాడు రుక్మాబాయికి 20 ఏళ్లు నిండి అనగానే భర్త బికాజి కాపురం చేయడానికి పిలవడం ప్రారంభించాడు రుక్మాబాయి కాపురానికి వెళ్ళనని చెప్పింది దీంతో బికాజి కోర్టు ఆశ్రయించినాడు క్రింది స్థాయి న్యాయస్థానంలో రుక్మాబాయికి అనుకూలంగా తీర్పురావడం అయితే భర్త బికాజి హైకోర్టుకు వెళ్ళినాడు హైకోర్టులో తీర్పు బికాజికి అనుకూలంగా తీర్పురావడం కృప జరిమానా కట్టగలనని కాపురంకు మాత్రం వెళ్ళనని చెప్పింది చివరకు రుక్మాబాయి కేసు సమాజంలో ఉన్న బాల్యవివాహాలపై వెళ్లి రుక్మాబాయి సవితి తండ్రి సమాజంలో ఉన్న బాల్యవివాహాలను వ్యతిరేకంగా ఉన్న సంస్కరణ వాదుల మద్దతు ప్రోత్సహించడం జరిగింది ఈ విషయం గురించి రుక్మాబాయి బ్రిటిష్ రాణి విక్టోరియాకు ఈ దురాగతం పై లేఖను రాసింది బ్రిటిష్ రాణి విక్టోరియా చొరవ పెళ్లిని రద్దు చేయడం జరిమానా జైలు శిక్ష నుంచి తప్పిస్తూ ప్రత్యేకమైన ఆదేశాలను విక్టోరియా ఇచ్చింది తదుపరి బ్రిటిష్ ప్రభుత్వం 1891 సంవత్సరంలో ఏజ్ ఆఫ్ కాస్టన్స్ లైంగిక చర్యకు అంగీకారం చట్టం



తీసుకురావడం జరిగింది ఈ చట్టం ప్రకారం లైంగిక చర్య అంగీకార వయస్సు 12 సంవత్సరాలుగా నిర్ణయించబడినది ఒకవైపు స్వాతంత్ర సమరం జరగడంతో మరోవైపు సామాజిక మార్పు చట్టాలు రావడానికి రుక్మాబాయి వంటి ఎందరో సంస్కరణ వాదులు రావడం ఆనాటి నుంచి మొదలైనది ఈ బలమైన మార్పుకు రుకుమాబాయి శ్రీకారం చుట్టిందని పేర్కొనవచ్చు మరణము 25 నవంబర్ 1955 రోజున మరణించినారు ఈరోజు రుక్మాబాయి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వర ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారి శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం.. నీలం మధు ముదిరాజ్..







నవంబర్ 22. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. చిన్నారుల ఆరోగ్య భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట.. నేడు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి : రాష్ట్ర ప్రజలకు నీలం సూచన..
చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు రెండు చుక్కల ఓరల్ పోలియో వ్యాక్సిన్ (బీఓపీవీ) అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా చిన్నారులకు వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ ప్రయత్నాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం రాష్ట్రంలోని తల్లిదండ్రులు బాధ్యతగా భావించాలని కోరారు. పిల్లల ఆరోగ్యంపై పెట్టే శ్రద్ధే రేపటి సమాజానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అర్హులైన పిల్లలకు వ్యాక్సిన్ అందించాలని సూచించారు. ప్రజాప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నీలం మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు గోపాల్, దస్తగిరి, నాయకులు అనిల్, శ్రీనివాస్, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు..

ఎర్ర జస్వంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్:22
జశ్వంత్ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జస్వంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు మహేందర్ తదితరులు పాల్గొని జ శ్వంత్కు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సందడిగా జరిగాయి.



రాచూరి సీతారాం గారి అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గారు.





నందిగామ పట్టణంలోని రథం సెంటర్లో రాచూరి సీతారాం స్వామి అయ్యప్ప మాలధారణ సందర్భంగా 18వ పడిని పురస్కరించుకుని అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గారు పలువురు నాయకులతో కలిసి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ?? స్వామియే శరణం అయ్యప్ప.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ పై కార్మికులకు అవగాహన సదస్సు..



నవంబర్ 22. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. పటాన్చెరు వేదికగా బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.. ప్రతి కార్మికుడికి అవగాహన కల్పించడమే మా లక్ష్యం.. బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్.. పటాన్చెరు కార్మిక రంగానికి వెన్నుపోటు పొడుస్తూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్స్ పై కార్మికులకు అవగాహన కల్పించడంలో భాగంగా.. ఈనెల 22వ తేదీ ఆదివారం పటాన్చెరు పట్టణంలోని పీవీ నరసింహారావు అటోరియం వేదికగా బి ఆర్ టి యు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించబోతున్నట్లు.. మాజీ ఎంపీపీ, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమలకు చెందిన బి ఆర్ టి యు కార్మిక నాయకులు, కార్మికులతో కలిసి ఆదివారం నిర్వహించబోయే అవగాహన సదస్సుపై ఆయన చర్చించారు. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ లు ముఖ్య అతిథులుగా సదస్సు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. నూతన కార్మిక చట్టాలు అమల్లోకి వస్తే.. కార్మిక రంగంలో సంభవించబోయే పరిణామాలపై ప్రముఖ విశ్లేషకులు విజయ్ సారథి అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రతి కార్మికుడు నూతన కార్మిక చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో యాజమాన్యాల చేతిలో కార్మికులు బందీలుగా కావలసిన అత్యంత దుర్భరమైన పరిస్థితులు ఏర్పడబోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన కార్మికులందరూ సదస్సుకు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రవి, రామోహన్ రావు, మాధవరావు, భాస్కర్ రెడ్డి, సతీష్, శివ, తిరుపతి, మహేష్, కమ్రోద్దీన్, రమేష్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, బలరాజ్, వీకే సింగ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీ ఎన్నికలి





నవంబం 22.ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. పటాన్‌చెరు (సంగారెడ్డి జిల్లా): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ విద్యార్థి విభాగమైన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, ఈరోజు పటాన్‌చెరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కళాశాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జాతి సమగ్రాభివృద్ధి, పీడిత వర్గాల పురోభివృద్ధి, మరియు సమసమాజ నిర్మాణం కోసం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మరింత శక్తివంతంగా ఎదగాలనే ఆశయంతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు.
విద్యావంతుల పాత్ర సమాజ అభివృద్ధికి తోడ్పడాలంటే, ఒక వ్యక్తి వ్యక్తిగతంగా చేసే పనికంటే ఒక కమిటీగా ఏర్పడి చేసే కృషి మరింత మెరుగైన ఫలితాలను ఇస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కమిటీ ఏర్పాటు కార్యక్రమం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి కైసారం నటరాజు మాదిగ గారి సమన్వయంతో జరిగింది. ముఖ్య అతిథుల ప్రసంగం: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ వి.ఎస్. రాజు మాదిగ మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ నల్లోళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రస్థానం, అందులో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పాత్ర, ఉద్యమాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు, మరియు సమాజంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సాధించిన విజయాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. నూతన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కళాశాల కమిటీ వివరాలు: అధ్యక్షురాలు: దీపిక మాదిగ
లి ఉపాధ్యక్షులు: సంధ్య మాదిగ, వెంకటేష్ మాదిగ, నందిని మాదిగ
లి అధికార ప్రతినిధి: సాయికుమార్ మాదిగ ప్రధాన కార్యదర్శి: స్వాతి మాదిగ
లి కార్యదర్శి: సిద్ధార్థ్ మాదిగ సహాయ కార్యదర్శులు: జెస్సీరాణి మాదిగ, నందిని మాదిగ, కరుణ మాదిగ, వేణుగోపాల్ మాదిగ, శ్రీహంసిక మాదిగ
లి కమిటీ సభ్యులు: మనీషా/మానుష మాదిగ, నవనీత మాదిగ, వైష్ణవి మాదిగ
పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు పొట్టోళ్ల వెంకటేష్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మాజీ జిల్లా కార్యదర్శి బండ రాజు మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు ఎర్రోళ్ల రమేష్ మాదిగ, శంకర్ మాదిగ మరియు కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551